నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## చిత్తూరు తిరుపతి
గురువారం | 18 ఏప్రిల్ 2024 | పేజీలు 8





# సత్యవేడు పీఠం పై కూర్చునేది ఎవరో!!

**సత్యవేడు/వరదయ్యపాలెం, మేజర్ న్యూస్**
జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సత్యవేడు నియోజక వర్గం లో ఆయా పార్టీల అధిష్టానం అభ్యర్థులు ఎంపిక విషయంపై పార్టీలు కార్యకర్తలు, నాయకులు కొంత అయోమయం లో ఉన్నట్టే ఉ న్నారు.ఇందుకు ప్రధాన కారణం ఏ పార్టీ లోను పార్టీ కోసం కష్టపడిన వాళ్లకి, జెండా మోసిన వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా పంగనామాలు పెట్టారని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే విమ ర్శిస్తున్నారు.

**లాబీయింగ్ లకే అధిక ప్రాధాన్యత...?** ఇన్ని ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన వారి కష్టాన్ని తుంగలో తొక్కి ఆఖరి నిమిషంలో దొడ్డి దారిలో లాబీయింగ్ లు చేసిన వారికే టకెట్ లు కేటాయించారాని ఇన్ని రోజులు పార్టీలో ఉన్న మా అభిప్రాయాలు కూడా పరిగణంలోకి తీసుకోకపోవడం పై ఆయా పార్టీ ల నాయకులు కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు .ప్రస్తుత అధికార పార్టీలో కొంత బెటర్ అనే చెప్పుకోవాలి. ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే కి ఎంపీ సీటు కెటాయిం చి, ఎంపీ కి ఎమ్మెల్యే సీటు కేటాయించారు. తదనంతర పరిణామాల తర్వాత ఎంపీ సీటుని సిట్టింగ్ ఎంపీ కే కేటాయించి ఎమ్మెల్యే అభ్యర్థి గా పక్క నియోజకవర్గానికి చెందిన కొత్త వ్యక్తికి సీటు కేటాయించడంలో ఉమ్మడి జిల్లా పెద్దాయన చక్రం తిప్పారు. పెద్దాయన ఆదేశాలతో నియోజకవర్గానికి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థిని అక్కున చేర్చుకొని నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు.

మిగతా 2లో

వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత
# హనుమంతులవారికి స్నపన తిరుమంజనం


వివరాలు 2 లో

# వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి జిజేఎం ట్రస్టు కృషి

**కమ్యూనిటీ భవనం, వృద్ధాశ్రమం, సత్రాల నిర్మాణానికి భూమి విరాళంగా అందజేస్తా...గురజాల జగన్మోహన్**


వన్నె కుల క్షత్రియులకు హామీ పత్రం అందజేస్తున్న జ జే యం.

**చిత్తూరు మేజర్ న్యూస్:** జిల్లాలోని వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి జిజేఎం ట్రస్టు ఎల్లవేళలా కృషిచేస్తుందని ట్రస్టు నిర్వాహకులు, చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బీవీ రెడ్డి కాలనీలో తన నివాసంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సి అర్ రాజన్ ఇతర వన్నెకుల క్షత్రియ సంఘం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేసిందని, నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ ఎథకాలను అమలు చేశారని, తాను టీడీపీలో క్రియాశీలంగా ఉన్నప్పటికీ జిజేఎం ట్రస్టు ద్వారా చిత్తూరు జిల్లాలో అనేక రకాల సమాజ సేవలు చేసినట్లు చెప్పారు. వన్నెకుల క్షత్రియుల కమ్యూనిటీ భవనం, వృద్ధాశ్ర మం, సత్రంల నిర్మాణానికి అవసరమైన 3 ఎకరాల భూమిని ట్రస్టు ద్వారా కొనుగోలు చేసి వన్నెకుల క్షత్రియుల సంఘానికి రిజి స్టర్ చే యిస్తామని తెలిపారు. ఒప్పంద ప్రత్రాలపై గురజాల జగన్మోహన్ సంతకాలు చేసి సి అర్ రాజన్, త్రిమూర్తులకు అందజేశారు. వన్నెకుల క్షత్రియులను మోసం చేయడానికే వైసీపీ పెత్తందారులు లోపాయికారీ జివోలు విడుదల చేశారని సి అర్ రాజన్, త్రిమూర్తి, విజయ్ కుమార్, ఉదయ్ లు మండిపడ్డారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తహసీల్దార్ వన్నెకుల క్షత్రియుల భవనానికి 2 ఎకరాల భూమిని కేటాయించినట్లు జీవో విడుదల చేస్తూ సాంఘిక సంక్షేమ

మిగతా 2లో

సంక్షేమం అభివృద్ధే
# లక్ష్యంగా పథకాలు

**పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు**



**సోమల,మేజర్ న్యూస్:** సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం సోమల పంచాయతీ దిడ్డివారిపల్లె,చెన్నయ్య గారి పల్లె, మఠం గొల్లపల్లె గ్రామాలలో పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎం పీ)అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లకు మద్దతుగా ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. గడప గడప వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి అందిన లబ్దిని వివరించి మళ్లి జగన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరెన్ని సంక్షేమ పథకాలు ,అభి వృద్ధి జరు గుతుందని తెలిపారు.మే 13 వ తేదిన జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖంఢ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థి ంచారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీలు రమణయ్య ,వసంతమ్మ,మాజీ సర్పంచ్ శ్రీరాములు,వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి,సచివాలయ కన్వీనర్లు అడుసుపల్లె సురేంద్ర,ఐలా సూరి,తాతమల్లయ్య, కుమాంరాజ,నేతలు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పదవుల కోసం కాదు, ప్రజల కోసం
# పుట్టిన కుటుంబం వంగవీటి... పులివర్తి నాని


వివరాలు 3 లో

# జగన్నాటకానికి వడ్డెర్లు చరమగీతం పాడాలి



వివరాలు 2 లో

## వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి జిజేఎం ట్రస్టు కృషి

అధికారి పేరిట విడుదల చేశారని, అది ముమ్మాటికీ బూటకపు జీవో అని మండిపడ్డారు. వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒరిగింది శూ న్య మని, టిడిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకే తమ ఓట్లను వేసి చం ద్ర బాబు నాయుదుని సీఎం చేస్తామని వెల్లడించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కుప్పం, చిత్తూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియుల సంఘం నేతలు శంకర్, సుబ్రి, ఉదయ్, దేవ, ఉదయకుమార్, అశోక్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలంతా సుఖ-శాంతులతో ఉండాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్** :శ్రీరామనవమి పర్వదినం సందర్భ ంగా చిత్తూరు నగరం లోని స్థానిక రాములు గుడి వీధి లోని రామా లయం ను చిత్తూరు నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుర జాల జగన్మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శ్రీరా మనవమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆ యురారోగ్యాలతో జీవించాలని దేవ దేవుడిని మొక్కుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకట్, జగదీశ్వర నాయుదు తదితరులు పాల్గొన్నారు.

## మోహిత్ రెడ్డిని ఆదరించండి

### చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

**చంద్రగిరి, మేజర్ న్యూస్** ప్రతి గడపలో సంక్షేమం, అభివృద్ధే అజెండా... ప్రతి ఇంట్ల జగనన్న, భాస్కరన్నలకు జేజేలు ... మా చెవిరెడ్డి బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని మేమే గెలిపించుకుంటాం .. అంటూ చంద్రగిరి పంచాయితీ ఇందిరమ్మ కాలనీ ప్రజలు చెవిరెడ్డి లక్ష్మికి తెలిపారు.చంద్రగిరి మండలం ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చెవిరెడ్డి చెవిరెడ్డి లక్ష్మికి ఇంటింటికి జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.. మే 13 వతేది ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే తమకున్న అవకాశం అంటూ పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి మహిళా అధ్యక్షురాలు వైసీపీలో చేరిక...** చంద్రగిరి మండలం బిజెపి మహిళా అధ్యక్షురాలు హేమలత వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి కలిసి ఆమె తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ కండువాయేసి ఆమెను పార్టీలోకి చెవిరెడ్డి లక్ష్మి ఆహ్వానించారు. బిజెపి నాయకురాలని వైసీపీలోకి తీసుకొచ్చిన వైసిపి నాయకురాలు లత రెడ్డిని చెవిరెడ్డి లక్ష్మి అభినందించారు. ఎంపిపీ హేమేంద్ర కుమా ర్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్, జిల్లా వాణిజ్య విభాగం నాయకులు సేగు ప్రశాంత్ గుప్త ఐతేపల్లి చైర్మన్ వరలక్ష్మి, చంద్రగిరి టౌన్ పార్టీ అ ధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు సూరి, ఎంపీటీసీ మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి డివిజన్‌అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు



## జగన్నాటకానికి వడ్డెర్లు చరమగీతం పాడాలి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** రాష్ట్రంలో వైకాపాను ప్రజలు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలిసి జగన్మోహన్ రెడ్డి మరో కోడి కత్తి డ్రామాకు తెర లేపాడని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా వడ్డెర సాధికార సమితి తీవ్రంగా విమర్శించారు. బుధవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విజయవాడలో వైకాపా సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు గులకరాయితో దాడి చేశారని వడ్డెరలను అక్రమంగా నిర్బంధించడంపై పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు తీవ్రంగా పరిగణించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రంలో నిత్యం వడ్డెర్ల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీ నా బీసీ అంటూనే జనాలను నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి సభలకు ప్రజలు రాకపోవడంతో డబ్బు ఆశ చూపి కొంతమంది వడ్డెరలను ప్రలోభ పెట్టి తమ సభలకు తీసుకెళ్లడమే కాకుండా అక్రమంగా నిర్బంధించడం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల స్టంట్ లో భాగమేనని అన్నారు. గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా తో లబ్ధి పొందినట్టు ఈ ఎన్నికల్లో గులకరాయి డ్రామా కు జగన్మోహన్ రెడ్డి తెర లేపాడని అమాయకులైన వడ్డెరలను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వడ్డెర సోదరులు వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పూతల పట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్ ,చిత్తూర్ పార్లమెంట్ లీగల్ సెల్ అధికారి ప్రతినిధి ముత్యాలు, జిల్లా వడ్డెర సాధికార కమిటీ సభ్యులు అశోక్ ,మురళి, దామోదరం, మణికంఠ,వెంకటేష్ ,రుద్రయ్య, ఆనంద్, జగన్నాథం, బాబు, శ్రీనివాసులు వడ్డెర సాధికార కమిటీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిని గెలిపించండి,అభివృద్ధి చేస్తాం:వెలగపల్లి వరప్రసాదరావు

**చిట్టమూరు మేజర్ న్యూస్** ..ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని,మండల అబి, వృ ద్ధికి పని చేస్తామని తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వంప్ర సాద్ రావు పేర్కొన్నారు.బుధవారం తెలుగుదేశం పార్టీ చిట్ట మూరు కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గణ పర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన నాయకుల పరి చయ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తెలుగు దేశం,జనసేన,భాజాపా కూటమి ఉమ్మడి అభ్యర్థులైన అయిన పాశం సునీల్ కుమార్,తనను గెలిపిస్తే మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్య క్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి,తెదేపా మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## మన అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే - రెడ్డి వారి గురవారెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం తొమ్మిదవ నెంబర్ క్లస్టర్ లో పల్లం పేట గ్రామంలో సూపర్ సిక్స్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జాతీయ తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చినటు వంటి సూపర్ సిక్స్ పథకాలను క్యాలెండర్ రూపంలో వారికి అందించి చైతన్యం కల్పించడం జరిగింది,రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురు వారెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో ధరలు అదుపు చేయలేకపోవడం అదేవిధంగా అక్రమాల ప్రభుత్వ నడపడాన్ని తీవ్రం ఖండిస్తూ జగన్మోహన్ అధికారంలోకి వచ్చినాక నిత్యవసర ధరలు అదుపు చేయలేకపోవడం గ్యాస్ డీజిల్ ధరల అదుపు చేయకపోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించి చంద్రబాబు నా యుడు గ సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళలకు ఇస్తున్న మహాశక్తి పథకాలను 18 సంవత్సరాల పైబడిన 59 సంవత్సరాల వరకు 1500 రూపాయలు ఇచ్చే విధంగా అదేవిధంగా తల్లివందనం పేరుతో ప్రతిబిడ్డకు 15 వేల రూపాయలు ఇచ్చే విధంగా ఆర్టీసీ బస్సు చార్జీలు జిల్లా పరిధిలో మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు మూడు ఉచితంగా ఇస్తూ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ యువగలం మృతి ద్వారా 3000 ఇవ్వడం తదితర అంశాలను రైతు అన్నదాతకు 20, 000 ఇచ్చే విధంగా సంవత్సరానికి రూపకల్పన చేయడం బీ సీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసు కురావడం తది తర అంశాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు విజ్ఞప్తి చేసి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంబం ధించిన కరెంట్ ఛార్జీని ఏడుసార్లు పెంచడం ఆర్టీసీ బస్సు చార్జీలు మూ డుసార్లు పెంచడానికి వారికి తెలియప రుస్తూ గతంలో చంద్రబాబునాయుడు ఒక్క రూపాయి కూడా కరెంట్ ఛార్జి పెంచకుండా ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచకుండా మీ మీద భారం మోపలేదని తెలిపారు, 13వ తారీకు ఎన్నికల్లో సుధీర్ రెడ్డి సైకిల్ గుర్తుపై అదేవిధంగా కూ టమీ అభ్యర్థి ప్రసాద్ కమలం గుర్తుపై పెద్ద ఎత్తున ఓట్లు వేసి చంద్రబాబు నాయుదుని మన కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర కార్యదర్శి గురవారెడ్డి తో పాటు మాజీ జిల్లా రైతు ఉపాధ్యక్షులు బూత్ కమిటీ కన్వీనర్ నాగేశ్వరరావు చింతలపాలెం బూత్ కమిటీ వెంకటత్నంపార్టీ నాయకులు ముని రెడ్డి మునిశేఖర్ ముని భాస్కర్ రమేష్ శీను మస్తాన్ ముని కిషోర్మ రాజా రామయ్య ముని రాజా వెంకటేశ్వర్లు శంకర్ హరీష్ అంకయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

### వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత

## హనుమంతులవారికి స్నపన తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీ రామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమం తులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుష సూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్ర ములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీ వారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కా ర్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, ఈవో ఏవి ధర్మా రెడ్డి దంపతులు,ఆలయడెప్యూటీఈవోలోకనాథం,అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## సత్యవేడు పీఠం పై కూర్చునేది ఎవరో!!

**ఈ పార్టీలో ఇందుకు విభిన్నం...!** అయితే ఈ పార్టీలో ఇందుకు విభిన్నంగా ఉంది. పార్టీ కి కష్టపడిన మాకు మాట మాత్రం కూడా చెప్పకుండా రాత్రికి రాత్రి పక్క పార్టీ వాళ్లకి ఎమ్మెల్యే సీటు కేటాయింపు పై నాయకులు, కార్యకర్తలు గుర్రు గా ఉన్నారు.ఎమ్మెల్యే సీటు తెచ్చుకున్న అభ్యర్థి ప్రచారం మాట దేవుడెరుగు నాయకులను ప్రసన్నం చేసుకోవడం కోసమే ఉన్న సమయం సరిపోయేటట్టు ఉంది.పదవుల కోసమో లేక పార్టీ కోసమో తెలియదు కానీ ఒక వర్గం అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అంటూ ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే అభ్యర్థి తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇంకో వర్గం సీటు విషయంలో అధిష్టానం పునరాలోచన లో ఉంది కనుక బి ఫారం ఎవరికీ ఇస్తే వాళ్లకి పని చేస్తాం అని చెబుతుండటంతో ప్రచారం మాట దేవుడెరుగు నాయకులను ప్రసన్నం చేసుకునే విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కి తలనొప్పి గా మారిందని పార్టీ వర్గాలు గుసగుస లాడుకుంటున్నారు.

**ఇంకో పార్టీలో మరోలా...!** రాష్ట్ర విభజన పుణ్యమా అని రాష్ట్రంలో పట్టు కోల్పోయిన పార్టీకి కొత్త నాయకత్వంతో ఊపిరి పొసే పనిలో భాగంగా కాలికి బలపం కట్టుకుని మరీ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ క్యాడర్ లో ఊపు,ఉత్సహాన్ని నిపింది. అయితే ఇక్కడ కూడా కొన్ని ఏళ్లుగా పార్టీ ని అంటి పెట్టుకున్న వాళ్ళను పక్కన పెట్టి పార్టీకి సంబంధం లేని వాళ్లకి ఆఖరి నిమిషంలో సీటు కేటాయించారని సీనియర్ నాయకులు తమ అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా...ప్రచారంలో దూసుకుపోతున్న కూడా ఎమ్మెల్యే అభ్యర్థి నాన్ లోకల్ కావడంతో ప్రజలు ఎంత వరకు ఆమోదిస్తారో అని ఒక పక్క టెన్షన్ పడుతున్నప్పటికీ,సంక్షేమ పథకాలే తమ పార్టీ ని గెలిపిస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరో వైపు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ఏర్పాటయినా కూటమికి,అభ్యర్థులు ఎంపిక విషయంలో సత్యవేడు నియోజకవర్గంలో అంచనాలు ఎక్కడ తారుమారు అవుతాయో అని ఆందోళనలో ఉన్నప్పటికీ జరగబోయే ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరుగుతాయి కాబట్టి ప్రభుత్వ పని తీరుపై ఉన్న వ్యతిరేకత తమ పార్టీ ని గెలి పిస్తాయని ఈ పార్టీలో నాయకులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.ఈ ఎన్నికలలో తమ ఓటింగ్ శాతం పెంచుకొవడం ద్వారా కొత్త నాయకత్వంలో తమ పార్టీకి పునర్వైభవం వస్తుందని ఆత్మవిశ్వాసంతో ఇంకో పార్టీ నాయకులు ఉన్నారు.ద

## ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి



తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:విద్యుత్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ఏపీ ఎస్పీబీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. శామ్యూల్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కే సంతోష్ రావుకు ఏపిఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సందర్భంలో పర్సనల్ పేని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అలాగే పిజి ట్రస్టుకు సంబంధించిన వివరాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వెల్లడించాలని కోరారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని, ఇటీవల ఏర్పాటైన కొత్త జిల్లాలకు అనుగుణంగా సర్కిల్స్ ను ఏర్పాటు చేయాలని, కొత్త పోస్టుల మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల కోసం మెడికల్ పాలసీని మరింత సరళీకృతం చేయాలని ఎపిఎస్పీడీసీఎల్ సిఎండికి విజ్ఞప్తి చేశారు. ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. నాగప్రసాద్, డిస్కం కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, సభ్యులు నాగరాజు, జయప్రకాష్, నాగ మునిస్వామి, భాషా, రంగస్వామి, స్వరూప్, స్వాతి, వెంకటలక్ష్మి, చింతం బాలాజీ, మాధవరావు, రమేష్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా శ్రీరాములు వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం వాడవాడల శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్వేటినగరం సాయిబాబా ఆలయం, భౌదువీధుల వెలసిన సీత లక్ష్మణ కోదండరామ స్వామి ఆలయం, తూర్పు వీధిలో ఉన్న భజన మందిరం, సంపత్ వీధిలో ఉన్న భజన మందిరం, శివాలయం వీధిలో ఉన్న భజన మందిరం, శ్రీరామనవ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకం, కార్యక్రమాలు నిర్వహించారు.

## సర్వభూపాల వాహనంపై ఊరేగిన మువ్వగోపాలుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ఆవరణంలో ఉన్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో స్వామివారికి సుప్రభాత తో సేవ తో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట, సర్వ దర్శనం, కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పాలు పెరుగు తేనె చందనం హరిద్రవంతో కూడిన స్థాపన తిరుమంజనం నిర్వహించారు. రెండవ గంట సర్వదర్శనం ఉత్సవాలు సమర్పణ, వేద పండితులు శ్రీరామన వమి ఆస్థాన నిర్వహించారు ఊంజల్ సేవ నిర్వహించారు, రాత్రి గంట సార్వదర్శనం, వేద పండితులు మంత్రోచ్చారణ అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణోత్సవం వైభవంగా వేద పండితులు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు స్వామి వారి తీర్థప్రసాదాలు చేశారు. స్వామివారు సర్వభూపాలవాహంపై అధిరోహించి సర్వాంగ సుందరంగా ఆలంక రించి వేద పండితులు మంత్రచారున ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతిరిచి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్ , ప్రధాన అర్చకులు దాశరథి, ప్రసాద్ సిబ్బంది, ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ చీఫ్ సెక్రటరీగా బుల్లెట్ రవి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ చీఫ్ సెక్రటరీగా చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలానికి చెందిన బుల్లెట్ రవి నియమితులయ్యారు. ఈ మేంకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ చైర్మన్ పి సంపత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం చిత్తూరు నగరంలో బుల్లెట్ రవి విలేకరులతో మాట్లాడారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ నేషనల్ కన్వీనర్ గా బాధితులకు ఇదివరకు తాను అందజేస్తున్న సేవలను కమిషన్ గుర్తించి, తనకు చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించిందని వెల్లడించారు. రానున్న రోజుల్లో బాధితులకు తన సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తానని ఆ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఎన్ హెచ్ ఆర్సి నేషనల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన రవిని జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధులు,ఫోన్ ద్వారా అభినందించారు

# మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం

### ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ సతీమణి గురజాల ప్రతిమ



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీ హాయాంలోనే సాధ్యమని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. ఈ మేరకు గుడిపాల మండలంలోని కొత్తపల్లి, వసంతాపురం గ్రామ పంచాయతీలలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుదే అన్నారు. 2014 నుండి 2019 వరకు గుడిపాల మండలానికి ఎంపీపీ, జడ్పీటీసీలుగా ఇదరు మహిళలే పాలకులుగా ఉన్నారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని, మే 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్ లకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను ముద్రించి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనా మండల అధ్యక్షుడు రూప్ కుమార్, బీజేపీ నేత స్వామినాథ్ గౌడ్, మాజీ ఎంపీపీ దీపశ్రీ, మాజీ జడ్పీటీసీ సుమతి, మాజీ ఎంపీటీసీలు సెల్వి, విక్టోరియా, మాజీ సర్పంచ్ ఉదయ, టిడిపి నేతలు మురళీ నాయుడు, చల్లా, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరులో టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి-టిడిపి ఎంపీ అభ్యర్థి




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని చిత్తూర్ పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు కోరారు. బుధవారం పాలసముద్రం మండలంలో టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులతో సమావే శం జరిగింది. సమావేశంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో టిడిపి అభ్యర్థులైన డాక్టర్ వి తామస్, పార్ల మెంట్ అభ్యర్థి అయిన దగ్గుమళ్ళ ప్రసాదరావుకు సైకిల్ గు ర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. పాల సముద్రం మండలంలో దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు అపూర్వ ఆదరణ లభించింది. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జన సేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాదంకి పంచాయతీలో..టిడిపి నుంచి వైసీపీలో చేరిక

### సాదరంగా స్వాగతం పలికిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**పాకాల మండలం గాదంకి పంచాయతీ పరిధిలోని బత్తిన వారి పల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. బుధవారం తుమ్మలగుంట తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో టిడిపి కార్యకర్తలు బట్టు లక్ష్మణ్ రెడ్డి, ఉదయ్ కిరణ్, భాస్కర్ వైసీపీలో చేరారు. వీరికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అండగా ఉంటూ, ప్రజా సేవకు అంకితమయ్యే ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీలో చేరిన వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాకాల మార్కెట్ యార్డు డైరెక్టర్ బట్టు రుకేష్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు బట్టు దామోదర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, బట్టు నితిన్ రెడ్డి, కార్తీక్, రమేష్ రెడ్డి, లోకేష్ రెడ్డి, బాను చంద్ర, బట్టు గుణశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీరామచంద్రునిపై సూర్యకిరణాభిషేకం



**వాకాడు, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా వాకాడు మడలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీరామనవమి పర్వదిన శుభవేళ శ్రీరామచంద్రుని పై ఇక్ష్వాకు కుల వంశ దైవమైన సూర్య భగ వానుని కిరణాలు శ్రీరామచంద్రుని పై ప్రసరించి భక్తులను తన్మ యత్వానికి,భక్తి పారవశ్యానికి గురి చేశాయి. ఆలయ ప్రధాన అర్చకులుదీవిఅనంతాచార్యులు మాట్లా డుతూ అద్భుతమైన, అమోఘ మైన, పరమ పవిత్రమైన ఘట్టంగా దీనిని వర్ణి ంచారు. కోణార్క్ సూర్యనారాయణ స్వా మి దేవాలయం,వేనాడు ఆ లయం,భావనారాయణ స్వామి ఆలయాలలో ఇటువంటి విశేషం జరు గుతుందని అంత అద్భుతమైన విషయం ఈ ప్రాంతంలో శ్రీ పట్టాభి రామాలయంలో అందునా హైందవ ధర్మంలో పరమ పవిత్రంగా భావించే శ్రీరామనవమి వేళ స్వామి వారిపై సూ ర్యకిరణాలు ప్రసరి ంచడం ఎంతో మ హత్తరమైన విషయమని అన్నారు. ఆలయ ధర్మకర్త కొడవలూరు దా మోదర రెడ్డి పూజా కార్యక్రమాలను పర్యవేక్షి ం చారు.అశేషంగా పా ల్గొన్న భక్తులు స్వామి వారిని దర్శిం చుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పది



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని శాంతి స్ఫూర్తి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లోకాచారి సురేష్ బాబు స్పష్టం చేశారు. శ్రీరామనవమి సందర్భాన్ని పురస్కరించుకొని శాంతి స్ఫూర్తి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లోకాచారి సురేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రుయా ఆసుపత్రి రోగులకు, అలాగే తిరుమల శ్రీవారి దర్శనార్థం వెళ్లే శ్రీవారి భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకాచారి సురేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి శాంతి స్ఫూర్తి సేవ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతి పేదవాడు సామాజికంగా ఆర్థికంగా ఎదగా ఓలన్నదే సంస్థ ప్రధాన ముఖ్య ఉద్దేశం అన్నారు. కనీసం పదిమంది పేదలకు ఒక్క పూట కడుపునిండా భోజనం పెట్టి వారి ఆకలిని తీర్చడం, వారిని ఆర్థికంగా సంస్థ ద్వారా ఆదుకోవడం జరుగుతు ందన్నారు. మరోపక్క సంస్థను రాష్ట్ర జాతీయ స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క సభ్యుడు శ్రేయోభిలాషులు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ కుప్పాల హరిప్రియ సభ్యులు ప్రతాప్ దినేష్ రెడ్డి శాంభవి నక్షత్ర సభ్యులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాశీవిశ్వేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



విశేషాలంకరణలో అన్నపూర్ణానంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి.

రామకుప్పం, మేజర్‌న్యూస్: రామకుప్పం పట్టణంలో నెలకొన్న అన్నపూ ర్ణాదేవీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధ వారం వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు రైతు సంగం వా రిచే తెల్లారిజామున స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించి, విశేషల లంకరణ చేశారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని దర్శి ంచుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య వేదపండితులు వివిధ రకాల హెూమాలు నిర్వహించారు. ఆనంతరం ధ్వజారోహణ కార్యక్రమం చేప ట్టి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. రాత్రి నందివాహన సేవ నేత్రపర్వంగా నిర్వహించారు. నాలుగు మాడ వీధుల్లో భక్తులు అడు గడుగునా అమ్మవారు,స్వామి వారి ఉత్సవర్లకు కొబ్బరికాయలు కొట్టి కర్పూరహారతులిచ్చారు. బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ఆల యంతో బాటూ నాలుగు మాడ వీధు లను విద్యుద్దీపాలతో అల ంకరించారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### సత్యవేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురువంబాబు



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**వరదయ్యపాలెంనందు కాంగ్రెస్ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురువంబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీలు ప్రతి కుటుంబాన్ని వెతుక్కుంటూ మాకు అవకాశం కల్పించండి అని ఇళ్లిళ్లు తిరుగు తున్నారు.టీడీపీ,వైసీపీ నాయకులు,ఈ ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు.సత్యవేడు నియోజకవర్గంలో కనీస వసతులు లేని ఊర్లు ఉన్నాయి అంటే అర్థం అవు తుంది వారి పాలన అన్నారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు.అందులో 108,104,ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబ ర్స్మెంట్ లాంటివి,వ్యవసాయం ఋణ మాఫి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలల ఏర్పాటు, ముఖ్యంగా మన ప్రాంతంలో పారిశ్రామిక వాడ(సెజ్)ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పించడం జరిగింది అన్న విషయం మనకు తెలిసిందే. ఇంది రమ్మ,వైఎస్సార్ ఆశయ సాధన కోసం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్ విజయం కొఅకు ఎన్నికల ప్రచారం చేస్తున్నారని,అందరూ కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి సత్యవేడు ఎమ్మెల్యే గా తనను, ప్రధానిగా కాంగ్రెస్ కు స్థానం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే రాష్ట్రము,దేశం అబివృద్ధి జరుగుతుంది అన్నారు.ప్రస్తుతం లంచగొండి తనం,అవినీతి, ఆరాచకం రాజ్యం ఎలుతుం దని, అటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలు చెప్పాల ని,ప్రజలను బాలగురువంబాబు కోరారు.స్థానికులు ఎమ్మెల్యే అభ్యర్థిగా దొరక్క వైసీపీ స్థానికేతరులను తీసుకువచ్చి, ఇక్కడ అభ్యర్థిగా పెట్టడం అంటే ప్రజలే అర్థం చేసుకోవాలి అన్నారు.వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న కోనేటి ఆదిమూలంను,టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, వాస్తవాలు ప్రజలు గ్రహించాలని అన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే గా ఉన్న ఆదిమూలం ఎంతమేరకు ఈ నియోజకవర్గంను అభివృద్ధి చేశారో అందరికీ తెలుసని అన్నారు.మరల ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే ఆయన ఇంకేమి చేస్తారని ప్రశ్నిం చారు.ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పలాలను ప్రజలకు సక్రమంగా అందించడంలో కూడా ఇక్కడ విఫలం అయ్యారని,ఇలాంటి వారి వల్ల ప్రయోజనం ఏమిటి అన్నారు.జరుగుతున్న పరిణామం ప్రజలు అర్థం చేసుకుని రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే తప్పకుండ కాంగ్రెస్ కు రాష్ట్ర ప్రభుత్వం పగ్గాలు ఇవ్వాలని, అందుకు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,సత్యవేడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురువంబాబు ప్రజలను కోరారు.

# ముగ్గురు పాత దొంగల అరెస్టు

**- రూ.20 లక్షల విలువజేసే బంగారు నగలు స్వాధీనం**

**- క్రైమ్ సీఐ కళావెంకటరమణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రయాణికులు వద్ద నగదు కాజేసే ముగ్గురు పాత దొంగలు అరెస్టు చేసి వారి నుంచి 2 లక్షలలు, 284 గ్రాములు బంగారు నగలను సిసిఎస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్రైమ్ సీఐ కళా వెంకట్రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీ బస్టాండు, ఆలయాల వద్ద యాత్రికులు ప్రజలును వద్ద ఆభరణాలు నగదు దొంగతనాలకు పాల్పడే వారిపై నిఘా దొంగలను పట్టుకోవాలని ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు క్రైమ్ సీఐ కళా వెంకట్రావు సిబ్బందితో బృందాలుగా ఏర్పడి వారికి అందిన రహస్య సమాచారం మేరకు బుధవారం హరే రామ రోడ్డులో గరుడ వ్యూ పాయింట్ అతిథిగృహం వద్ద ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నంద్యాలకు చెందిన వేటి లక్ష్మి (35), నెల్లూరు జిల్లా రాపూరు ఇందిరా కాలనీకి చెందిన వనర్చి జ్యోతి (21), వనర్చి జాషువా కేశవ (26) పాత నేరస్థులుగా అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి వారి నుంచి రెండు లక్షలు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు 2022 నుంచి 24 వరకు గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లి, రాపూరు, తిరుపతి బస్టాండ్ ప్రాంతాల్లో ప్రయాణికులను ఏ మార్చి దొంగతనాలకు పాల్పడి నగదు ఆభరణాలు దోచుకునే వారన్నారు. ఈ కేసులో ప్రతిప చూపిన సీఐ కళా వెంకట్రావు, ఎస్సై సాయినాథ్ చౌదరి, సిబ్బంది రవి ప్రకాష్, బసవరాజు రమేష్, బేబీ కుమారి, రాణి సంధ్యారాణిలను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులకు ప్రతిపాదించారు.

# సరిహద్దుల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**ఏఆర్వో, ఎంసీసీ నోడల్ అధికారి, కమిషనర్ డా. జె అరుణ**



ఆంధ్ర తమిళనాడు సరిహద్దుల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్న ఏఆర్వో అరుణ

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర– తమిళనాడు అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద ఏఆర్వో, ఎంసీసీ నోడల్ అధికారి, కమిషనర్ డా. జె అరుణ తనిఖీలు చేపట్టారు. బుధవారం సాయంత్రం గుడిపాల మండలం ముత్తురాసికుప్పం వద్ద నున్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఎస్ఎస్టీ, ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ బృందాల తో పాటు తనిఖీలు చేపట్టారు. చెక్ పోస్ట్ పరిధిలో ఇప్పటివరకు చేపట్టిన తనిఖీల రికారులను పరిశీలించారు. పలు వాహనాలను, సరుకు రవాణా వాహనాలను ఏఆర్వో, కమిషనర్ స్వయంగా తనిఖీలు చేశారు. వే బిల్లులను పరిశీలించి, అందులో నమోదు చేసిన వస్తువులే ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమలులో ఉన్నందున సరిహద్దుల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ వివరాలను రికార్డులో పొందుపరచాలన్నారు. వాహనాల వివరాలు, సంబంధిత వ్యక్తుల వివరాలు, సరుకు వివరాలు నమోదు చేయాలన్నారు. రూ. 50 వేలు కంటే ఎక్కువ నగదు తీసుకేలుతుంటే కచ్చితంగా ఆధారాలు చూపాలన్నారు. తనిఖీల్లో భాగంగా సీజ్ చేసిన నగదు, వస్తువుల వివరాలను రికార్డుల్లో నమోదు చేసి పోలీసులకు అప్పగించాలన్నారు. తనిఖీలు మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలని తనిఖీ బృందాలను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంసీసీ, ఎఫ్ఎస్టీ వీఎస్టీ బృందాల అధికారులు గోపి, గోపాలకృష్ణ వర్మ, హారిఫుల్లా, పోలీసులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో రోజురోజుకు టీడీపీలోకి చేరికలు పెరుగుతున్నాయి. బుధవారం మండలంలోని కోట, వెంకన్నపాలెం, గూడలి, ఊ నుగుంటపాలెం గ్రామాలకు చెందిన 150 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని గూడూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి కష్టపడి పని చేయాలని రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మీరందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. తిరుపతి పార్లమెంట్ కూటమీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో దేశం పరుగులు పెడుతోందని కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో మీ వరప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, చెల్లకూరు దశరథ రామిరెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్ బాబు, మర్రి అనిల్, సుష్మా రెడ్డి, పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి, శంషుద్దీన్ మరి అనిల్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీపట్టాభిరామ కళ్యాణోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధమైన శ్రీ పట్టాభిరామ మందిరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహాలను పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి కళ్యాణ వేదికపై కొలువు తీర్చారు, అనంతరం గణపతి పూజ పలు రకాల విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ వేదమంత్రాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు ఆలయఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.వి నాగేశ్వరరావు దంపతులు పాలకమండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. కళ్యాణ వేదిక ప్రాంతమంతా జై. శ్రీరామ్ జైజై. శ్రీరామ్ నామస్మరణ లతో మార్మోగింది.





# మదన్న గెలుపునకే ప్రచారం

**– ఎమ్మెల్సీ సిపాయి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్సీ సిపాయి స్పీడు పెంచారు. ప్రతి నిత్యం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఏదో ఒక ప్రాంతానికి వెళ్ళి ప్రచారం నిర్వహిస్తూ మదన్న గెలుపు కోసం మరింత స్పీడు పెంచుతూ నేను సైతం మదన్న గెలుపు కోసం సిద్ధమంటూ ప్రచారం నిర్వహిస్తూ వేరే పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి, శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మదన్న చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ రాష్ట్రంలో మరోసారి సీఎంగా జగన్ ను, నియోజకవర్గానికి మరోసారి మదన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ మరింత స్పీడ్ పెంచారు. ఇందులో భాగంగా బుధవారం శ్రీ కాళహస్తి మండలంలోని ఓబులాయపల్లి, గంగల పూడి గ్రామాలలోని ఇతర పార్టీలకు చెందిన వారికి రష్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వైసిపి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా నియోజకవర్గంలో మదన్నను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీరామనవమి

**- వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి అమర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి వేడుకలను పలమనేరు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ మేరకు పట్టణంలోని సరస్వతి కేఫ్ ఎదురుగా బలిజ సేవా సంఘం నాయకులు చేపట్టిన వేడుకలలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం శ్రీరాములవారి చిత్రపటానికి ఘనంగా పూజలు నిర్వహించి వడపప్పు పానకం పంపిణీ చేపట్టారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండేలా ఆ శ్రీరాముని దీవెనలు మనందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్. వి.బాలాజీ,సుధాకర్, పిజెసి బాబు, రూపేష్, సుబ్బ నాగయ్య, సోమశేఖర్ నాయుడు, దైవప్రసాద్, చంద్రన్న, సుదర్శన్ బాలాజీ, మోహన్, కుట్టి, గిరి, ఖాజా, మదన్, శ్రీధర్,నాగరాజు,రామ్మూర్తి, చంద్ర, అమ్ములు, మురళీకృష్ణ, డిష్ రమేష్, మోహన , జగన్, హరీష్, దిలీప్, సుధాకర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పథకాలు

**- పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు**

**సోమల, మేజర్‌న్యూస్:** సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సోమల పంచాయతీ దిడ్డివారిపల్లె, చెన్నయ్య గారిపల్లె, మఠం గొల్లపల్లె గ్రామాల్లో పుంగనూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ)అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడప వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి అందిన లబ్ధిని వివరించి మళ్లి జగన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరెన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుందన్నారు. మే 13 వ తేదిన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖంఢ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు రమణయ్య, వసంతమ్మ, మాజీ సర్పంచ్ శ్రీరాములు,వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి, సచివాలయ కన్వీనర్లు అడుసుపల్లె సురేంద్ర, ఐలా సూరి, తాతమల్లయ్య, కుమార్ రాజ,నేతలు చెన్నకేశవులు(కేసీ), వెంకట రమణ, సాంబయ్య, గౌస్పీర్ సాహెబ్, కాలనీ శ్రీనివాసులు, శ్రీకాంత్, షాహీద్, పురుషోత్తం, చక్రపాణీ, ఆటో ప్రసాద్, వసీం, రాంబాబు, నిహార్, చెన్నరాయప్ప, ఐలా నాగేంద్ర, జాకీర్, శెట్టివారి నాగరాజ, ఖాజావలీ, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరామన నవమి వేడుకలు

**– ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు**
**– భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమిని పురస్కరించుకుని బుధవారం నాలుగుకాళ్ల మండపం వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి అభిషేక సేవలో పాల్గొన్నారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. లోకాభిరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని నిత్యం రామనామస్మరణ చేయడంతో సర్వ సుఖాలు లబిస్తాయన్నారు. అనంతరం భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు పురోహితులు సురేష్ స్వామి, కాస్ప పద్మనాభన్, గాయకులు ఆదిగురుస్వామి, వాసు రెడ్డి, తిరుపాల్ ఆచారి, మోహన్ రెడ్డి, మువ్వల కోటేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి, మురళి, దీపక్, సుబ్రహ్మణ్యం యాదవ్, బాబు, మ్యూనిరత్నం ఆచారి పాల్గొన్నారు.


భక్తులకు పానకం వడపప్పు పంపిణీ చేస్తున్న దృశ్యం

## మంత్రి పెద్దిరెడ్డి ప్రచారంలో యువజన విభాగం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్న రావాలంటూ నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తున్నారని వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి అన్నారు. బుధవారం పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో కలిసి హేమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఫ్యాను గుర్తుల కు ఓట్లు వేసి ఎంపీగా మిథున్ రెడ్డిని ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డిని గెలిపించాలని హేమంత్ రెడ్డి కోరారు. ఓట్లను అభ్యర్థించడానికి గ్రామానికి వెళ్ళిన పెద్దిరెడ్డికి ప్రజలు, మహిళలు కర్పూర హారతులు పట్టగా, గ్రామ నాయకులు గజమాలలతో స్వాగతం పలుకగా యువ కెరటాలు జగనన్నకు మద్దతుగా జేజేలు పలుకుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఘన స్వాగతాలు పలికారు. జగనన్న ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి అందించిన సంక్షేమం చేసిన అభివృద్ధితో ప్రతి ఇంట ఒక సైనికుడిగా ముందుకు వచ్చి, రానున్న ఎన్నికల్లో ఇంటిల్లిపాది ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామంటూ ప్రతిన పూనడం హర్షించదగ్గ విషయం అన్నారు. సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కొనసాగలంటే ప్రజలు అందరూ మరో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కిరణ్ యాదవ్


నియామక పత్రం అందుకుంటున్న కిరణ్‌కుమార్ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నగర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కంబాల కిరణ్ యాదవ్‌ను ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆమె నివాసం వద్ద నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో నగర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కిరణ్ యాదవ్‌ను నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తిరుపతి నగర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా తనకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు, సుగుణమ్మకు, నరసింహ యాదవ్ కు పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు బుల్లెట్ రమణ, దంపురి భాస్కర్ యాదవ్, రామ్మూర్తి రాయల్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల రాకతో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీకి ప్రజల వలసలు బాట పట్టారు. ఇందులో భాగంగా బుధవారం క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ, 24వ వార్డ్ ఇందిరా నగర్ అధ్యక్షులు ఆనంద్, మేడికుర్తి విశ్వనాథం యూనిట్ ఇంచార్జి రాజారాం ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన సుమారు వందమంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగుణమ్మ పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించారు. సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమలకు ఆకర్షితులై టిడిపిలోకి ప్రజల స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దంపురి భాస్కర్ యాదవ్, హేమంత్ రాయల్, రాణెమ్మ, లలితమ్మ, గంగారాణి, ద్రాక్షాయని, సుబ్రహ్మణ్యం, రెడ్డి రాణి, సుమన్, రాజేశ్వరి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పార్టీ కండువాను వేసి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న సుగుణమ్మ

## నూతన మకర తోరణం బహూకరణ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్య క్షేత్రం, అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మకు శ్రీరామనవమి సందర్భంగా ఆశిర్వాద మండపంలో గల ఉత్సవ విగ్రహాలకు బోయకొండ గంగమ్మ పాలక మండలి సభ్యులు రాజేష్ చైర్మన్ నాగరాజ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వీరకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సువర్ణకు డాక్టరేట్ డిగ్రీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జంతుశాస్త్ర విభాగంలో పరిశోధన చేసిన అన్నపురెడ్డి సువర్ణకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లుగా యస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె "న్యూరో ప్రెటెక్టివ్ ప్రాపర్టీస్ ఆఫ్ సీవీడ్ ఆన్ డయాబెటీస్ ఇండ్యూస్డ్ ఆల్బినో ర్యాట్స్ "అనే అంశంపై ఆచార్య కిశోర్ మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు ఆయన వెల్లడించారు. ఇందుకుగాను గోదాలక్ష్మికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు వివరించారు. సువర్ణకు డాక్టరేట్ డిగ్రీ రావడం పట్ల పలువురద్యాపకులు, విద్యార్థులు అభినందన తెలిపారు.

# టీడీపీని గెలిపించండి : పోతుగుంట విజయబాబు

**పత్తూరు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ప్రజలను కోరారు. బుధవారం గొల్లపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక ప్రజలు ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 160 సీట్లలో ఘనవిజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని రానున్న ఎన్నికల అనంతరం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని అన్నారు. గత 30 ఏళ్లుగా తాను తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని పార్టీ కార్యకర్తలకు, తనను నమ్మిన వారికి ఎప్పుడు అండగా ఉంటానని, దేనికి భయపడనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీనాయుడు, బాబు రాయల్ తదితరులు పాల్గొన్నారు.


పరిధిలోని గొల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న విజయబాబు

## రాజ్యలక్ష్మి కాలనీలో వైకాపా నాయకుల ప్రచారం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామ పంచాయతీ పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి కాలనీలో బుధవారం వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కరపత్రాలు పంచుతూ గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళీధర్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు నేదురుమల్లి హిమ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పిన విధంగా చెప్పినట్టు చేసిన ఏకైక ముఖ్యమంత్రినని, నేను చేసిన మంచి పనులను గుర్తించి ఓటు వేయాలని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారన్నారు, ప్రతి ఒక్కరూ ఆలోచించి వైసిపి అభ్యర్థికి ఓటు వేయాలని హిమ కుమార్ రెడ్డి కోరారు, మీ ముందుకు కూటమి అభ్యర్థులు వస్తారు, ఎవరు నమ్మవద్దని తెలిపారు. ఈ ప్రచార ఎన్నికల్లో ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,వాకాడు మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవ్, సీనియర్ నాయకులు నెల్లూరు పెంచల రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, యల్లాంటి భాస్కర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి ఉత్సవాలు



**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలం అంతటా పలు దేవాలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా రాళ్ళబూదుగూరులో వెలిసిన శ్రీ కోదండరామస్వామికి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమశాస్త్ర రీతిగా దేవాలయ ఆగమ శాస్త్ర నిపుణ అర్చకుల చే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు, తదనంతరం విశేష అలంకారంలో గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.అదే విదంగా నడింపల్లి, తుమ్మిసి మరియు అప్పయ్య తోపు దగ్గర గల హనుమాన్ దేవాలయాలలో కూడా శ్రీరామ నవమి ఘనంగా నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు పెసరపప్పు పానకం అందించారు.

## తిరుపతి కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలు లోక్‌సభ శాసనసభ 2024 సంబంధించి గురువారం ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. దీనిలో భాగంగా నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో కలెక్టరేట్ నందు హెల్ప్ డెస్క్ కలెక్టరేట్లో ఏర్పాటు చేశారు.




## మారెమ్మ గుడి చైర్మన్ డైరెక్టర్ టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన మారెమ్మ గుడి చైర్మన్, వైకాపా బూత్ కన్వీనర్ ఆటో జగా, డైరెక్టర్ భాస్కర్ లు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. అమర్నాథరెడ్డి నాయకత్వ లక్షణాలతో పాటు పలమనేరు అభివృద్ధి ఆయనతోనే సాధ్యమనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎన్నికలలో అమర్నాథరెడ్డికు అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కంకణ బద్దలై పనిచేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కుట్టి, గిరి,ఖాజా, మదన్,నాగరాజు, కృష్ణమూర్తి గౌడు, శ్రీధర్, సుబ్రహ్మణ్యం గౌడు,మాభాష, బిఆర్సి కుమార్, భాస్కర్ యాదవ్, జగదీష్, లోకేష్, గంటవూర్ వెంకట రమణ, ఆర్, మురళీ కృష్ణ, బాబు, నందగో పాల్, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండల పరిధిలోని ఎస్. కే. ఆర్ పురంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఇందిరమ్మ పార్టీలో చేరడంతో గత కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉన్న ఎంపీటీసీ బాబు నాయుడు



ఇద్దరి ఆధ్వర్యంలో ఈరోజు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు దగ్గుమళ్ళ ప్రసాదరావు నీ, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డిని సన్మానించారు. సభను ఉద్దేశించి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి నాయకులకి నియోజకవర్గంలోని ప్రజలకి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ గెలవాలి, చంద్రబాబు నాయుడు సీఎం అవ్వాలని అందుకోసమే అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంలోని లోపాలని ప్రజలకు వివరించి టిడిపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండల చెందిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులు, బాల్యవివాహాల రద్దుపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వినియోగదారుల హక్కులలు బాల్యవివాహాల రద్దు గురించి తెలుగు గంగ కాలనీలో ఏపీ టిడబ్ల్యూఎస్ గిరి జన గురుకులలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డాక్టర్ రాజేష్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ యా నాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అడ్వకేట్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ అడ్వకేట్ అసోసి యేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవే ర్నెస్ ఆశ్ర అరికెంబేడు మునిశేఖర్, ఆశ్ర సభ్యులు బండారు సుచరిత, క్రాంతి కుమార్, ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని ప్రోత్సహించిన వారు శిక్షార్హులని, బాల్య వివాహాల చట్టాల గురించి వాటి నిర్మూలన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. డాక్టర్ రాజేష్ నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వలన ఎలాంట ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో, చిన్న వయసులోనే పిల్లల్ని కన్నడం వల్ల వచ్చే సామాజిక నష్టాలు గురించి తెలియజేశారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కార్వేటినగరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు, సిఆర్పిఎఫ్ బృందం ముమ్మరంగా తనిఖీ నిర్వహిస్తున్నారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వెదురుకుప్పం మండలంలో వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వేకువ జామునే తలస్నానాలు ఆచరించి శ్రీరామ ఆలయాల్లో పూజలు చేసి తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామాల్లో హరికథ కాలక్షేపం నిర్వహించారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్టు

**కుప్పం, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యన తరలిస్తున్న కుప్పం మండలం చిన్న బొగ్గుపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుప్ప స్వామిని... అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 490 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం సిఐ సృజన్ బాబు తెలిపారు. గుడిపల్లి మండలం వెంకటాపురం క్రాస్ వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యంలో తరలిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనంతో పాటు కర్ణాటక మద్యను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.



# వైకాపా ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

### - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా బుధవారం 32వ వార్డు నుండి 35వ వార్డ్ వరకు ఎన్నికల ప్రచారంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మద్దెల గురుమూర్తి నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 32వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, లోకేష్ యాదవ్, పగడాల రాజు, వయ్యల కృష్ణ రెడ్డి, రత్నం రెడ్డి, చిట్టివెలు జయ గోపాల్, తిరుకాల మల్లికార్జున గౌడ్, నాని, బోర్డు మెంబర్ మున్నా, రవి గౌడ్, కురేష్, ప్రసాద్ మేస్త్రి, అరవింద్ రెడ్డి, హరి, స్వామి రెడ్డి భరత్ రెడ్డి, శరవణ, సతీష్, అర్కడ్ శంకర్, ముప్పేటి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగేందర్ రెడ్డి, బాబు, ముని రాము, మేకల కిషోర్, లక్ష్మీపతి



ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎంపీ, ఎమ్మెల్యే

రెడ్డి,పార్థసారథి గౌడ్, సూర్యప్రకాష్, సుమతమ్మ, కృష్ణ, ఢిల్లీ బాబు, గంగాధరం, కండ్రిగ భాస్కర్, హమీద్, మీర్జావల్లి, శ్రీనివాసులు ఆచారి, సుబ్రహ్మణ్య ఆచారి, మునస్వామి, శంకర్, కరిముల్లా, రవి, ప్రేమ్, మదన్మోహన్ రెడ్డి, శివరామరెడ్డి, రాఖి, సుబ్రమణ్యం శెట్టి, గణేష్ శెట్టి, వెంకట ముని రెడ్డి నడిపి, ముని కృష్ణారెడ్డి, జీవన్ రావు, గిరి గౌడ్, వసంత గౌడ్, జ్యోతి రెడ్డి, దామోదర్ రెడ్డి, సుబ్బయ్య రాయల్, చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పట్టించుకొనే నాథుడే లేరా?

## సూర్య ఎఫెక్ట్ వార్తకు స్పందన సీతాసమేత శ్రీరాములు విగ్రహాలు మరోచోటకి తరలింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో బత్తలాపురంకు వెళ్ళే దారిలో కోటూరు, బత్తలాపురం, చౌడేపల్లి మూడురోడ్ల కూడలిలో పక్కనే నూతనంగా ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసి పాతగుడిని పునర్ణిర్మాణం చేసే క్రమంలో గుడిలో గల పాత విగ్రహాలను తెచ్చి చెరువులో పడేశారు. అప్పటి నుండి దేవుడి ఆత్మ క్షోభిస్తుంది. దీపై మేజర్‌న్యూస్ చెరువులో నిరుపయోగంగా సీతారాములు విగ్రహాలు ఈ వార్త ప్రచురిండంతో ఆ కథనానికి స్పందించిన గ్రామస్తులు దేవుడి విగ్రహాలను ఇంకోచోటికి మార్చడం జరిగింది. ఏది ఏమైనా సూర్య వార్తకు సందన వచ్చినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగనన్న పాలనకు ఆకర్షితులవుతున్న యువత

**కోట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగనన్న ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి సంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులై వైయస్సార్



కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు గూడూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి మేరీగా మురళీధర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాసంలో బుధవారం వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి శ్యాంప్రసాదరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి, ల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేరీగా మురళి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపీ గెలుపు కోసం యువత అహర్నిశలు శ్రమించి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ ముబీన్, సుబ్రహ్మణ్యం, మౌర్య, యువత పాల్గొన్నారు.

# మొగిలి సువేరా ఫ్యాక్టరీ కార్మికుల నిరసన

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి గ్రామ శివారులో గల శ్రీని ఫుడ్ పార్క్ లోని సూవేరా ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు బుధవారం ఫ్యాక్టరీ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీని ఫుట్ పార్క్ పరిధిలో ప్రైవేటు యాజమాన్యం వారు సువేర ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ఇందులో సుమారు 100 మందికి పైగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మొగిలి గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో మీరు ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరికి రోజువారి కూలీగా పని సామర్థ్యాలను బట్టి ఒక్కొక్కరికి రూపాయలు 400 నుంచి 550 వరకు చెల్లించే ప్రాతిపదికన తీసుకోవడం జరిగింది. గడచిన రెండు నెలలుగా కాంట్రాక్టర్ వీరికి జీతాలు ఇవ్వడం లేదు. జీతాల కోసం కార్మికులు ప్రశ్నిస్తే యాజమాన్యం ఇవ్వలేదని వారు ఇస్తే మీకు చెల్లిస్తామని అంటున్నాడు. ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే మానేయండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ రోజు కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయని పలువురు కార్మికులు వాపోతున్నారు. ఇకనైనా కార్మిక శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.



# హనుమంతునిపై దర్శనమిచ్చిన శ్రీరాముడు



తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీరాములవారు తన భక్తుడైన హనుమంతునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

**హనుమంత వాహనం భగవత్ భక్తి ప్రాప్తి :** హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు



వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీ రామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది.

**శ్రీరామనవమి ఆస్థానం:** అనంతరం రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

– తిరుమల మేజర్‌న్యూస్





## నేడు టీడీపీ ఎంపీ అభ్యర్థి "దగ్గుమళ్ల" నామినేషన్ దాఖలు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి, టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నేతలతో అట్టహాసంగా నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్లను చిత్తూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారికి అందజేయనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టుకుందాం

**– అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కూటమిని చిత్తుగా ఓడించండి .. అభినయను ఆదరించండి: ఎమ్మెల్యే భూమన పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డిప్యూటీ మేయర్‌గా భూమన అభినయ్ ఎంతో అభివృద్ధి చేశారని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే తిరుపతిని దేశంలోనే ఓ ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా బుధవారం 42వ డివిజన్ పరిధిలో మయాని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాక రెడ్డి కరపత్రాలను అందజేస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఔదార్యంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని, జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. డిప్యూటీ మేయర్ గా భూమన అభినయ్ నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని, తిరుపతి ప్రజలు ఆశీర్వదిస్తే...ఎమ్మెల్యేగా తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణ ఆలోచన భూమన అభినయ్ దే అన్నారు. భూమన అభినయ్ కి గొప్పగా ఆలోచించే సామర్థ్యం ఉందని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమి వాళ్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని భూమన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భూమన కరుణాకర రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు.మంగళ హారతులు పట్టారు. వీధివీధిలో గజ మాలలతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తిరుపతి మునిరామిరెడ్డి, తిరుత్తణి శైలజ, దూది కుమారి, పుల్లూరు అమరనాధ రెడ్డి, పరదేశి నరేంద్ర, నారాయణ, కోఆప్షన్ సభ్యులు మల్లి వెంకటరెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పెంచలయ్య, మల్లం రవిచంద్రా రెడ్డి, కేతం జయచంద్రా రెడ్డి, లింగం రమేష్, మణ్యం ముని రెడ్డి, కేఎమ్ సత్యా, ముని శేఖర్ రాయల్, ఆరె అజయ్ కుమార్, విజయా రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆర్వీ మగీ మొదలియార్, జనార్దన్ రెడ్డి, కొల్లి రఘురామి రెడ్డి, సి కుమార్, ఏడీఆర్, కంకణాల రమేష్ నాయుడు, పవన్, జీవరత్నం రెడ్డి, పోలిరెడ్డి నాగిరెడ్డి, మాధవ నాయుడు, కొండ బాలసుబ్రమణ్యం రెడ్డి, దేవదానం, పెరుగు బాబు యాదవ్, అరుణ్ కుమార్, తోట పద్మ, చెంగల్ రాజు, దాసు, దూది శివ రాయల్, పుష్ప యాదవ్, బ్రహ్మానంద రెడ్డి, కల్లూరు చంగయ్య, మస్తానమ్మ, మధు, లవ్లీ వెంకటేష్, తాళ్లూరి ప్రసాద్, సతీష్, కొమ్ము చెంచయ్య యాదవ్, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, అజయ్ కుమార్, యోగాంజనేయరెడ్డి, గిరి, వెలకచర్ల గోపాల్ రెడ్డి, వంశీకృష్ణ, బొగ్గుల వెంకటేష్, మల్లంగుంట కరుణాకర రెడ్డి, పాదిరి ద్వారక నాథ రెడ్డి, విడగొట్టు రమణ, రామకృష్ణయ్య యాదవ్, ముచ్చుక్కాయల బాబు యాదవ్, పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యే భూమనను సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

# జీడి నెల్లూరులో తెలుగుదేశం జెండా ఎగరాలి-దగ్గు మళ్ళ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని., ఇందుకోసం బిజెపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి ఐక్యంగా పనిచేయాలని డిశానిర్దేశం చేశారు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాదరావు. ప్రజలు కూడా ప్రజా సంక్షేమాన్ని కోరే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం, జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, పార్టీల నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బేషాజాలను పక్కన పెట్టి, కూటమి గెలిపే లక్ష్యంగా నాయకులంతా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ సందర్భంగా చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రమాదంలో ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి అనుసరించిన విధానాలు ఇందుకు కారణమని తెలియజేశారు. ఫలితంగా నిరుద్యోగ సమస్య అధికమైందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పట్టి, తమ ఉజ్వల భవిష్యత్తును విచ్చనం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రజలు కూడా సమస్యలతో సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక అన్నదాతల ఇక్కట్లు వర్ణనాతీతం అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధి వైపు పయనిస్తుందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిం చారు. అనంతరం పలమ నేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ వైసిపి సర్కార్ ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎటువంటి పరిణామాలను చెవి చూసామో ప్రజలం దరికీ తెలుసున న్నారు. తన ఉనికిని కాపాడుకోవడంతో పాటు, మళ్లీ ముఖ్యమంత్రి పదవిని అలంకరించాలని, సీఎం జగన్ ఎలాంటి డ్రామాలకు తెరతీస్తూ., ప్రజలను మభ్యపెడుతున్నారో... ప్రజలు గుర్తించాలన్నారు. ఈ నేపథ్యంలో జగన్ విషయంలో రాష్ట్ర ప్రజానీకం అప్రమంతంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరే.., ఎన్డీఏ కూటమిని బలపరచాలని ఆయన సందర్భంగా జీడి నెల్లూరు ప్రజలను అభ్యర్థించారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ..!

**ఈనెల 25 వరకు అవకాశం**

**తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి**

**అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే ప్రవేశం**

**ఈ నెల 25 నాటికి 25 ఏళ్లు నిండిన వారు మాత్రమే నామినేషన్‌కు అర్హులు**

**చంద్రగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి**

చంద్రగిరి, మేజర్ న్యూస్...చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను గురువారం నుంచి స్వీకరించనున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి తెలిపారు. తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డులోని రిటర్నింగ్ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి 25వ తేది వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి తిరుపతి ఆర్డీవో కార్యలయంలో మాత్రమే నామినేషన్లను అందించాల్సి ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. పబ్లిక్ హాలిడేస్‌లు, ఆదివారం ఎలాంటి నామినేషన్లు తీసుకోమన్నారు. నామినేషన్ల అప్లికేషన్లు, అఫీడవిట్‌కు సంబంధించిన వాటిపై అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు రిటర్నింగ్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని, తహసీల్దార్, ఇద్దరు ఏఎస్‌ఓలు అందుబాటులో ఉంటారని చెప్పారు.

**అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే ప్రవేశం...**నామినేషన్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూసేందుకు ఫక్కా ఏర్పట్లను చేస్తున్నట్లు ఆర్వో నిషాంత్‌రెడ్డి తెలిపారు. ఆర్వో కార్యాలయం వద్ద 100 మీటర్ల లోపు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ఆరణి గెలుపు లక్ష్యంగా పనిచేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ..రానున్న సార్వత్రికి ఎన్నికలలో అధికార వైసిపి పార్టీని ఎదుర్కొని కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సూచించారు. గురువారం ఆమె నివాసంలో నగర పరిధిలోని 21వ వాటి నుంచి 30 వార్డులకు చెందిన అధ్యక్షా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ మేనేజ్మెంట్ పై నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**టిడిపి మైనార్టీ నాయకులతో సమావేశం.....**తిరుపతి నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ప్రత్యర్థుల పార్టీని ఎదుర్కొని కూటమి అభ్యర్థి గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణ పై నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర మైనారిటీ అధ్యక్షుడు షఫీ, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగానిర్వహించారు. బాబా వారికి విశేషాలంకరణ అభిషకం పూజా కార్యక్రమాలు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామ సందర్భంగా బాబా వారికి పలు రకాల పుష్పాలతో విశేషాల ఒకరణ ఏర్పాటు చేశారు అనంతరం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించారు పూజా కార్యక్రమాల్లో డాక్టర్ జనార్దన్ రెడ్డి, రోహిణి శ్రీ కంటి రామ్మోహన్ రావు దంపతులు మరియు మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం చంద్రబాబు హామీతో లైన్ క్లియర్

**రెండు, మూడు రోజుల్లో తెలుగుదేశం పార్టీ తీర్థం...చంద్రగిరి అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్...**చంద్రగిరి తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఆశించి నిరాశ చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ కు ఊరట లభించింది. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు హామీతో ఆ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయింది. బుధవారం బడి సుధా యాదవ్ హైదరాబాద్ లో చంద్రబాబు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వారి ప్రసాదాలు అందజేశారు. ఇరువురు దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో చంద్రగిరి టిక్కెట్ కేటాయించలేక పోయామని చంద్రబాబు తెలిపారు. చంద్రగిరిలో పులివర్తి నాని గెలుపుకు కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారని తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవప్రదమైన స్థానం లభిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రెండు రోజుల క్రితం యువనేత నారా లోకేష్ తో కూడా బడి సుధా యాదవ్ భేటీ అయ్యారు. తన అనుచరులు, శ్రేయోభిలాషులు, పంచాయితీ ప్రజలు, ముఖ్యంగా తన రాజకీయ గురువర్యులు గల్లా అరుణకుమారి, గల్లా జయదేవ్ గారితో చర్చలు ముగిశాయి. అందరూ సానుకూల దృక్పథంతో ఉన్నట్లు బడి సుధాయాదవ్ తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో తన అనుచరగణం తో నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఇంత కాలం నన్ను నమ్మి నా వెంట నడిచిన ఆత్మీయులు, అనుచరులు, శ్రేయోభిలాషులు నా యొక్క ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తూ తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరి ఆశీస్సులతో ప్రజల కోసం, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానని బడి సుధాయాదవ్ తెలిపారు

## మన్నెమాలలో పండగపూట పసందైన భోజనం

**పకృతి వ్యవసాయ ఉత్పత్తులు,ఔషధ ఆహారాలతో అన్న సంతర్పణ.**

**మన గుడి మన పంటతో సాంప్రదాయ,షడ్రుచోపేతమైన వంటకాలు.**



**చిట్టమూరు మేజర్ న్యూస్...**సకల మానవాళి శ్రేయస్సును కోరేవి భారతీయ పండుగలలో శ్రీరామనవమి విశిష్టమైనది.కొత్త సంవత్సర ప్రవేశం, మండే ఎండల నడుమ ఈ పండుగ జరుపు కుంటాం.సకల జీవులను సూర్యుని ఎండ తపింపజేస్తుంది.ఆ తాపాన్ని తగ్గించేందుకు, జీవుల ప్రాణాలను కాపాడేందుకు సరిపడా ఆహారపానీయాలు అవసరమైన ఈ కాలంలో మన పూర్వ సంప్రదాయా లను మరచిపోతున్న నేటి ప్రజలకు వాటిని తిరిగి పరిచయం చేస్తూ బుధవారం చిట్టమూరు మండలం మన్నెమాల గ్రామస్థుల ఆధ్వర్యంలో మన గుడి మన పంట పేరుతో దేశవాళీ వరి వంగడాలతో శ్రీ కోదండ రామాలయంలో ఆరోగ్యకరమైన విందు ఏర్పాటు చేశారు. చిట్టి ముత్యాలు రకం బియ్యంతో బెల్లపు పొంగలి, మైసూరు మల్లిగ బియ్యంతో పులిహొర,బహురూపి రకంతో అన్నాన్ని, నవారా ఎఱ్ఱబియ్యపు రకంతో దద్ధోజనాన్ని,దేశవాళీ విత్తనాలతో పండించిన కూరగాయలతో కూరలను, సాంబారున,దేశవాళీ ఆవుపాలతో తయారు చేసిన మజ్జిగను తోడు చేసి ఆబాలగోపాల షడ్రుచోపేత రుచికరమైన పదార్థాలను వడ్డించారు. వడ దెబ్బ నుండి జనాలను సమర్ధవంతంగా కాపాడే మిరియాలు,ఏలకుల,బెల్లంతో పానకాన్ని అందజేశారు.ప్లాస్టిక్ రహిత,పర్యావరణ హితంగా ఈ భోజనాలు వడ్డించడం జరిగింది.విందులో ఉపయోగించబడిన అన్ని పదార్థాలు సుభాష్ పాలేకర్ కృషి విధానాన్ని అనుసరించి,గో ఆధారిత సహజ వ్యవసాయ దారులు పండించినవేనన్నారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ విజయరామ్ గారు ప్రేరణతో నిర్వహించామన్న నిర్వాహకులు ఇటువంటి కార్యక్రమాలు దేశమంతా విరివిగా జరగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## రాష్ట్రంలో టీడీపీ, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తాయి

**తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ రావు**



**వాకాడు మేజర్ న్యూస్...**రాష్ట్రంలో టీడీపీ, కేంద్రంలో బీజేపీ అధికారంలో వస్తేనే సముద్ర ముఖ ద్వారం పూడిక పనులను పూర్తి చేయగలమని తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. వాకాడులో టీడీపీ నాయకురాలు, వాకాడు జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బత్తిన ప్రమీల నివాసంలో బుధవారం టీడీపీ, బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రమీల టీడీపీ,బీజేపీ నాయకులను శాలువాలతో సత్కారించారు. అనంతరం వరప్రసాద్ రావు మాట్లాడుతూ గూడూరు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను, తిరుపతి యం పి బీజేపీ అభ్యర్థి గా తనను గెలిపించాలన్నారు. మేమిద్దరం కలసి అభివృద్ధి పనులు చేస్తామన్నారు ఈ కార్యక్రమం లోబీజేపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాపారెడ్డిపురుషోత్తం రెడ్డి,టీడీపీ నాయకులు చిల్లకూరు దశరద రామిరెడ్డి, బత్తిన పోలయ్య, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి,నెల్లూరు సుధాకర్ రెడ్డి,దువ్వూరు జనార్దన్ రెడ్డి,కోట శ్రీనివాసులు, బీజేపీ నాయకులు కాలా వల్లి ప్రసాద్,వాకాటి సంపత్ కుమార్ దువ్వూరు శరత్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరణి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం : అన్నరెడ్డి కుటుంబం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రోజురోజుకు తిరుపతిలో జనసేన పుంజుకుంటూ ప్రజాధరణ పొందుతూ విజయమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో తిరుపతిలో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి ప్రజలు వలస బాటపట్టారు. ఇందులో భాగంగా బుధవారం జీవకోన క్రాంతి నగర్, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ కి చెందిన వైసిపి నాయకులు అన్నరెడ్డి యువరాజు రెడ్డి, అన్నరెడ్డి కృష్ణారెడ్డి, అన్నరెడ్డి జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అన్నా రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు నాయకులందరికీ జనసేన కండువా కప్పి తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నారెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తిరుపతిలో జనసేన జెండా ఎగరవేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అత్యంత మెజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇస్తామని తెలిపారు.

## శ్రీకాళహస్తి టీడీపీలో వలసలు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో బుధవారం పలువురు వైసిపి కార్యకర్తలు చేరడం జరిగింది, వారికి శ్రీకాళహస్తి టీడీపీ –జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నవారు. ఏర్పేడు మండలం, ముసిలిపేడు నుంచి మునిరాజా, సురేష్, గజేంద్ర, కేశవులు, వెంకటముని, దుర్గయ్య, బత్తయ్య 30 కుటుంబాలు చేరారు. శ్రీకాళహస్తి రూరల్, యల్లంపల్లి కాలనీ నుంచి గురవయ్య, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, బుజ్జయ్య, మణి, గురవమ్మ, మారయ్య, లక్ష్మి దేవి, రామయ్య 20 కుటుంబాలు రేణిగుంట మండలం, మొలగముడి గ్రామం నుంచి ధనంజయులు, వెంకటముని రెడ్డి, భాస్కర్ రెడ్డి, దాము, ప్రవీణ్, చెంగయ్య, శ్రీధర్, క్రాంతి, సాంబయ్య, ధర్మయ్య, గంగాధరం, గురవయ్య, అంజయ్య, అంకయ్య, దయాకర్, కిషోర్, అర్జున్ మరియు 50 కుటుంబాలు, ముచ్చువోలు గ్రామం నుంచి జయచంద్ర రెడ్డి, దసరాధ రెడ్డి, కృష్ణ రెడ్డి, గురయ్య యాదవ్, మునికృష్ణ యాదవ్, పాపయ్య యాదవ్, గురుస్వామి, మునీయ్య యాదవ్, జయరామయ్య, నారయ్య 40 కుటుంబాలు పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

## పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి-డిఎస్పీ



గూడూరు,మేజర్ న్యూస్. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ల రోజు జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎన్నికల నియమావలిని ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు 18 నుండి నామినేషన్లు ప్రారంభమవుతాయని నామినేషన్లు వేసే అభ్యర్థులు వారి రూట్ మ్యాప్ ర్యాలీకి అనుమతి తీసుకోవాలని కోరారు సబ్ కలెక్టర్ కార్యాలయానికి 100 మీటర్ల అవతల ర్యాలీని నిలిపివేస్తామని నామినేషన్ కేంద్రానికి ఐదు మందికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు ప్రధాన పార్టీ అభ్యర్థుల నామినేషన్ రోజు అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు ఎన్నికల నిబంధనలు రాజకీయ పార్టీ నాయకులు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

# మాజ హిత సారథులు జర్నలిస్టులు : శ్వేత డైరెక్టర్ భూమన్ వెల్లడి






**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నిజానికి దిక్సూచిగా నిలిచి వాస్తవాలను జన బాహుళ్యానికి అందిస్తూ సమాజ హితాన్ని కోరే సారథులు జర్నలిస్టులని, ఆదశగా ప్రతి జర్నలిస్టు నిరంతరం శ్రమిస్తూ జర్నలిజం వృత్తికి వన్నెతేవాలని రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షుడు శ్వేత డైరెక్టర్ భూమన్ పిలుపునిచ్చారు. శ్రీరామ నవమి నాడు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్షరానికి అభిషేకం పేరిట బుధవారం ప్రెస్ క్లబ్లో సీనియర్ జర్నలిస్టుల సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మీడియా రంగంలో పరిశోధనాత్మక జర్నలిజం కనుమరుగు అవుతోందని, ఒక సంఘటనను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి వార్తలు రాసే విధానం కూడా లేకుండా పోవడంతో కేవలం సోషల్ మీడియా ద్వారా వచ్చే సమాచారాన్ని సేకరించి వార్తలుగా అందించే విధానం ఎక్కువైందన్నారు. దీని కారణంగా నికార్సైన జర్నలిజం మరుగున పడి, జర్నలిజంలో విలువలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం విలువలు కాపాడాల్సిన బాధ్యత సీనియర్ జర్నలిస్టులపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అక్షరాన్ని ఆయుధంగా, అక్షర నక్షత్రం కాంతి వెలుగులతో సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని తెలిపారు. శ్రీరామ నవమి రోజాన లక్షరానికి అభిషేకం పేరుతో సీనియర్ జర్నలి స్టులకు శ్రీశ్రీ కళావేదిక సత్కరించడం అభినందనీ యమని కొనియాడారు. ఈ సందర్భంగా రెడ్డిప్రసాద్, చిరంజీవి జర్నలిస్టులపై జానపద గీతాలను అలపించి ఆకట్టుకున్నారు. అనంతరం వివిధ మీడియా రంగాలలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు 30 మందికి శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ధనాశి ఉషారాణి, రాళ్లపల్లి రజని, జిల్లా ప్రతినిధులు హేమమాలిని, మహేశ్వరి, జి.సుబ్రమణ్యం, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బీఫామ్ అందుకున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నుంచి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు బి - ఫామ్ అందుకున్నారు.. మంగళగిరి లోని జనసేన కేంద్ర కార్యాలయంలో 21మంది జనసేన అభ్యర్థులకు బి ఫామ్స్ పవన్ కళ్యాణ్ అందచేశారు. తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కూడా బి ఫామ్ తీసుకున్నారు. మంచి రోజు చూసి తెలుగుదేశం..బిజేపీ నేతలతో పాటు జనసైనికుల ఆనందోత్సవాల మధ్య ఆరణి శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో 108 అంబులెన్స్ వాహనానికి భారీ నష్టం.... తృటిలో తప్పిన ప్రాణాపాయం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-** అత్యవసర సేవలు అందిస్తూ,ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే ప్రభుత్వ108 అంబులెన్స్ వాహనం రోడ్డు ప్రమాదానికి గురై నుజ్జు నుజ్జు అయిన సంఘటన మంగళవారం రాత్రి తెల్లవారుజామున దొరవారిసత్రం మండల పరిధిలోని కుప్పారెడ్డిపాలెం జాతీయ రహదారిపై జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు దొరవారిసత్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న 108 వాహనం రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయి భారీ నష్టం తో పాటు, నలుగురి ప్రాణాలు తృతిలో తప్పాయి. మంగళవారం రాత్రి ఉచ్చూరు గ్రామంలోని డయాలసిస్ రోగులను తీసుకొని జాతీయ రహదారిపై నెల్లూరు వైపు వెళుతోంది. కుప్పారెడ్డిపాలెం సమీపంలోకి రాగానే దాబా ఎదురుగా జాతీయ రహదారి ప్రక్కనే ఆగి ఉన్న లారీని వెనుక నుండి స్పీడ్ గా ఢీకొన్నట్లు విశ్వసనీయ సమాచారం! డ్రైవింగ్ చేస్తున్న చంద్ర ఒక్కడే ఉండడం, ఎడమ వైపు కూర్చుని ఉండే టి, ఎన్,టి,సాల్మన్ రోగులతో పాటు లోపలి ఉండడంతో ప్రాణాపాయ స్థితి నుండి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదాలు జరగకుండా ఇన్చార్జీలు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## కలిసికట్టుగా పని చేద్దాంబీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించుకుందాం... భోడి రెడ్డి నిరంజన్ రెడ్డి



**రామచంద్రపురం...మేజర్ న్యూస్ ...** రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయతీలోగల గడ్డి కింద పల్లి, రేకలు చేను గ్రామంలో ఎన్నికల ప్ర చారం వైఎస్ఆర్సిపి పంచాయితీ యువ నాయకులు బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా చంద్రగిరి ఎమ్మెల్యే అ భ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వ్యక్తిగతంగా ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రజాసేవకై సంకల్పి ంచారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో న డుస్తూ ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తానని సృష్టి చేశారు. జన రంజక పాలన అందించే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా చేసుకునేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. చంద్రగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నెత్త కుప్పం వైఎస్ఆర్సిపి డివిజనల్ అ ధ్యక్షులు తాతి రెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీ మాజీ అధ్యక్షులు దొరసామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ నెంబర్ దేవరాజు రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నా యకులు ఎద్దుల రాజారెడ్డి, ఎద్దుల రవి రెడ్డి, శంకర్ రెడ్డి, కామసాని సాంబశివరెడ్డి, కామసాని మీనాక్ష మ్మ, కొర్లకుంట రాజశేఖర్ రెడ్డి, జగన్నాథం మంది డి, బండి చెంగారెడ్డి, త్రిపురాంతకం రెడ్డి, కేశవరెడ్డి, రూపు చంద్రారెడ్డి, పసుపల రఘునాథరెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు బుదవారం తిరుపతి లోని మంత్రి క్యాంపుకార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి,శాలువాతో సత్కరించి శ్రీరామనవమిశుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ భారీ మెజార్టీతో గెలిచేందుకు వైసిపి నాయకులంతా కృషి చేసి పార్టీ ద్రోహులకు గుణపాఠం కలిగేలా ఎన్నికల్లో పనిచేయాలని సూచించినట్టు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జరిగిన రెండు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వైసీపీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. తిరిగి మూడోసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీమెజారిటీతోవిజయం సాధించి పార్టీ మారిన ద్రోహులకు చెంప పట్టు లా ఉండాలనిఎప్పటికీ గూడూరునియోజకవర్గంవైఎస్ఆర్కాంగ్రెస్ అనే విధంగా కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి చెప్పినట్టు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి,,జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, బత్తల రాజేష్,గోపాల్ తదితరులు ఉన్నారు..

## ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. ప్రత్యర్థులను ఓడిద్దాం



**కోట, మేజర్ న్యూస్ ...** ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్సీపీని గెలిపించి టిడిపిని ఓడిద్దామని వైయస్సార్ సిపి గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరీగ మురళీధర్, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గూడలి, తిన్నెలపూడి,వెంకన్నపాలెం, వీరారెడ్డి సత్రం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి మేరీగ మురళి పాల్గొన్నారు. వీరికి గ్రామస్తులు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలను వారు పొందిన లబ్ధిని వివరించారు. అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, షనీల్ రెడ్డి, పల్లెమల్లు విజయ సారథరెడ్డి, జడ్పిటిసి కోటయ్య, వలిపి శ్రీనివాసులు, సురేంద్ర నాథ్ రెడ్డి , యువ నాయకులు చిల్లకూర్ సాయి ప్రసాద్ రెడ్డి,ఆములూరు నాగార్జున, మోబీన్ భాష, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి క్యూ కట్టిన వైసీపీ క్యాడర్

**చంద్రగిరి, మేజర్ న్యూస్ ...** పాకాల మండలంలో వైసీపీ వాష్ అవుట్ అయ్యే పరిస్థితి నెలకొంది. గుంపులు గుంపులుగా తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. కమతం పల్లెలో బుధవారం టీడీపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ప్రచార కార్యక్రమం జరిగింది. అనంతరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో కమతంపల్లికి చెందిన వై.లింగయ్య నాయుడు ఎక్స్ ఏఎంసి చైర్మన్, వై జ్ఞానేశ్వరి ఎక్స్ సర్పంచ్, బి.వెంకటరమణ ఎక్స్ ఎంపీటీసీ, ఎందుకు మిమ్మల్ని జే రత్నమ్మ ఎక్స్ వార్డ్ మెంబర్, చందు, ముని ప్రభాకర్ ఎక్స్ వార్డ్ మెంబర్, టి అశోక్ ఎక్స్ వార్డ్ మెంబర్, ఎం బాలాజీ రైల్వే కోటర్స్, జి బాబు కరిమితుల్లాబాద్, సాయి సందీప్, యోగి, ధనుష్, రూపేష్, భాను, ప్రసన్న, మోహన్, ఖాదర్, హరికృష్ణ, భారతంమిట్టకు చెందిన డేరన్, లెనిన్, కరిమితుల్లా బాద్ కు చెందిన ఇస్మాయిల్, ఆన్సర్, హారిష్, ఇర్ఫాన్, షాజహాన్, సద్దాం, మున్నా, అజ్ ఖాన్, అబుదాకర్, హుసాల్ , దాస్, రహీద్, నాగూర్, ఫరీద్ మద్దినాయన పల్లికి చెందిన కిషోర్ రెడ్డి, చిట్టిబాబు, జనార్ధన్ కొత్త వడ్డిపల్లికి చెందిన గణేష్, పరంధామ, రెడ్డి ప్రసాద్, రెడ్డప్ప, మధు, నాగరాజు, నరసింహులు, హేమంత్, పూర్ణచంద్ర తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

**పాకాలలో వైసీపీకి మరో షాక్...** పాకాల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో షాక్ తగిలింది. మద్దినాయన పల్లి పంచాయతీ కోనేబోయిన ఇండ్లుకి చెందిన 25 వైసీపీ కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మండల మాజీ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, సురేంద్ర, రాజేష్, చలపతి, రామ్మూర్తి, పురుషోత్తం, ప్రకాష్, రామయ్య, బి సురేంద్ర, కోదండయ్య, మార్కొండయ్య, అశోక్ కుమార్, ఎల్లయ్య, నాగయ్య, భాస్కర్, మదన్మోహన్, వెంకటరామయ్య, పి.మల్లయ్య, గోపి, వెంకటేష్ రెడ్డి, ప్రసాద్, లక్ష్మయ్య, వెంకటరామయ్య వై, శంకరయ్య, నారాయణమూర్తి, శివశంకర్ తదితరులు ఉన్నారు. భారీ మెజారిటీతో పులివర్తి నానిని గెలిపించేందుకు కృషి చేస్తామని కొత్తగా చేరిన వారన్నారు.

## పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు

### 16,97,500 నగదు స్వాధీనం : సిఐ రామచంద్రారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు మమత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అలిపి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జిల్లా కృష్ణ కాంత్ పటేల్, డి.ఎస్.పి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అలిపిరి సీఐ రామచంద్రారెడ్డి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 16,97,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాటన్ మిల్ వద్ద వాహన తనిఖీల్లో ప్రకాశం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 12,98,500 పట్టుబడింది అన్నారు. అలాగే కరకంబాడి మార్గంలో వాహన తనిఖీలు అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి వద్ద 1,99,000 పట్టుబడింది అన్నారు. అలాగే కేటీ రోడ్డులో వాహన తనిఖీల్లో తిరుపతి నగరానికి చెందిన వ్యక్తి వద్ద 2,00,000 లక్షల నగలను స్వాధీనం చేసుకుందామని తెలిపారు. నగదు బిల్లు లేని కారణంగా స్వాధీనం చేసుకున్న తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నగదును సీజ్ చేసి ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

## గండ్రాజుపల్లి యువత టీడీపీలో చేరిక



**గంగవరం, మేజర్‌న్యూస్:** మండలంలోని గండ్రా జుపల్లి హరిజనవాడకు చెందిన పలువురు యువత బుధవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దేవా, సందీప్, చౌడప్ప, వెంకట్, గురుమూర్తి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి పార్టీ కండువాను వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆల కుప్పం రాజన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, మండల తెలుగు యువత అధ్యక్షులు గిరిధర్ గోపాల్, ప్రకాష్ రావు, తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏ.కామేష్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. వేసవి తాపం దృష్ట్యా పాదచారులు, వాహన చోదకుల దాహార్తిని తీర్చేందుకు ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక సంయుక్తంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని కామేష్ తెలిపారు. వేసవి తాపం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడం కోసం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. సూర్యతాపం వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా నీటిని బాగా తాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. పాత్రికేయులు వాటంబేటి రవి, నెల్లూరు శీను, నత్తం హరిబాబు, కావేరిపాకం వెంకటేష్, పేటా లోకేష్, బాబు, జీ.చంద్ర, మునిచంద్ర, చక్రపాణి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం వైకాపా శ్రేణులు హాజరుకండి

### - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు సర్పంచులు, మాజీ సర్పంచులు, గురువారం జరుగు జరిగే సమావేశం హాజరుకావాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి తెలిపారు, ఈ సమావేశానికి శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ కార్యక్రమంలో గురువారం సమావేశం జరుగుతుంది, నామినేషన్ కార్యక్రమం షెడ్యూల్ తెలియజేస్తారు అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ లు,కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో ప్రెసిడెంట్, పా, ఉపాధ్య క్షులు, కార్యదర్శులు, మహిళా విభాగం అధ్యక్షురాలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

## ఇంగ్లీష్ మీడియం వచ్చిందంటే జగన్నే కారణం

### - జగనన్నను గెలిపించుకుందాం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని దిగువపల్లిలో వైకాపా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భముగా సర్పంచ్ గువ్వల సోని మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను సృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని, రైతుభరోసా, అమ్మఒడి, చేయూత, విద్యాదీవెన వంటి పథకాలు,అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కారణం జగనన్నే అని, ఆవిడ అన్నారు. కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆవిడ కోరారు.ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి, లద్దురమణ, యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యాలయంలో శ్రీరామనవమి వేడుకలు



శ్రీరామనవమి వేడుకలలో కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భాజపా నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామనవమి వేడుకల్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ అని నినాదాలతో ఘనంగా శ్రీరామ నవమి వేడుకల్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల తర్వాత అయోధ్యలో శ్రీరాముని యొక్క నవమి సందర్భంగా మొట్టమొదటిగా ఉత్సవాలు జరగడం నిజంగా మనందరి అదృష్టమని నరేంద్రమోదీని కొనియాడుతూ ఇదంత దేశ ప్రజల పూర్వజన్మ సుకృతమని అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ తెలిపారు. అదేవిధంగా దేశమంతా ప్రతి ఊరిలో నవమి ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శ్రీరామ నవమి వేడుకలు పాల్గొన్న భాజపా నేతలు అసెంబ్లీ కో – కన్వీనర్, జిల్లా సెక్రటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణారెడ్డి, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు పగడాల ప్రతాప్,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు లింగా బత్తిన గోపాల్, చెంగల్ రాయల్ రెడ్డి, వీరాస్వామి ఆచారి, ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, శ్రీపురం సుధాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, కోట వెంకటేశ్వర్లు, రమేష్ యాదవ్, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు యతీష్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, చందు రాయల్ శ్రీధర్, చెంచు రెడ్డి, వెంకట్రాయలు, సిద్ధూ, గిరిధర్ సాయి, లోకేష్, నాని, కోలా మురళి, రాజా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి అజెండాగా పనిచేశారు

### - మోహిత్ రెడ్డిని ఆదరించండి
### - ఇందిరమ్మ కాలనీలో ప్రతి ఇంట ఆత్మీయత
### - చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** ప్రతి గడపలో సంక్షేమం, అభివృద్దే అజెండా... ప్రతి ఇంట్ల జగనన్న, భాస్కరన్నలకు జేజేలు ... మా చెవిరెడ్డి బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని మేమే గెలిపించుకుంటాం .. అంటూ చంద్రగిరి పంచాయితీ ఇందిరమ్మ కాలనీ ప్రజలు చెవిరెడ్డి లక్ష్మికి తెలిపారు. మండలంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చెవిరెడ్డి చెవిరెడ్డి లక్ష్మికి ఇంటింటికి జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.. మే 13 వతేది ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే తమకున్న అవకాశం అంటూ పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజెపి మహిళా అధ్యక్షురాలు వైసీపీలో చేరిక...**

చంద్రగిరి మండలం బిజెపి మహిళా అధ్యక్షురాలు హేమలత వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి కలిసి ఆమె తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ కండువాయేసి ఆమెను పార్టీలోకి చెవిరెడ్డి లక్ష్మి ఆహ్వానించారు. బిజెపి నాయకురాలిని వైసీపీలోకి తీసుకొచ్చిన వైసిపి నాయకురాలు లత రెడ్డిని చెవిరెడ్డి లక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్, జిల్లా వాణిజ్య విభాగం నాయకులు సేగు ప్రశాంత్ గుప్త బతేపల్లి చైర్మన్ వరలక్ష్మి, చంద్రగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు సూరి, ఎంపీటీసీ మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి డివిజన్‌అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దయనీయంగా హమాలీల పరిస్థితి

### - ప్రభుత్వం వస్తే ఆదుకోవాలని మాజీ మంత్రి అమర్‌కు వినతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రోజువారి కూలీలు, హమాలీల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఆ సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ సంఘ నాయకులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వైకాపా ప్రభుత్వంలో తమ పరిస్థితి దుర్భరంగా మారిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి అధికారం చేపట్టాక మా సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వారు కోరారు. ప్రధానంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆ నిధులను కూలీలు, హమాలీల సంక్షేమానికి ఖర్చు చేయాలి.ఇక కూలీల పెంపు,భీమా సౌకర్యం, స్థానికులకే పనులు కేటాయింపు, విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని వారు విన్నవించారు. దీనిపై స్పందించిన మాజీ మంత్రి గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రన్న బీమా తదితరాలన్నీ అందుతుండేవని అయితే ఈ ప్రభుత్వం వచ్చాక వాటిని కొనసాగించకపోవడం బాధాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పక తిరిగి గత పథకాలు కొనసాగించడం జరుగుతుందని వాటితో పాటు స్థానికంగా ఏదైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి తాను చొరవ చూపుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు శంకర్, జయచంద్ర, కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనము వేడుకలు

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** మండలం లోని సింధురాజపురం గ్రామంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ బాలాజీ నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించారు. స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం నాయుడు కేశవ నాయుడు బాలకృష్ణ గజేంద్ర మాధవ బ్రహ్మయ్య ప్రకాష్ యాదవ్ దేవా బుల్లెట్ బాబు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 16వవార్డు నుంచి 500 మంది మైనారిటీలు టీడీపీలో చేరారు, శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ నాయకులు తహలీల్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు, తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు మరియు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

## ఘనంగా జానకి రాముల కళ్యాణ మహోత్సవం

**కోట, మేజర్ న్యూస్ :** మండలంలోని గోవిందపల్లి పాలెం లో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం జానకి రాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూజారుల సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి బుధవారం ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో జానకి రాముల కళ్యాణం ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావులు పాల్గొన్నారు. వారు జానకి రాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు సేకరించారు.



## బావిలో దూకి వ్యక్తి మృతి

**కోట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన కోటయ్య (38) అనే వ్యక్తి బుధవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు కోటయ్య కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఆ బాధతోనే బావిలో దూకిఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు మృతునికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# వైసీపీకి ఓటు వేస్తే ఇల్లు కూడా ఉండదు

- ఆధ్యాత్మిక నగరం ప్రశాంతంగా ఉండాలంటే వైసిపి ని సాగనంపాలి
- జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్
- తిరుపతిలో రాక్షస పాలన అంతం ఆరణి గెలుపుతోనే సాధ్యం
- తిరుపతిని కంచుకోటగా చేస్తాం ర్యాలీలో జనసేన నేత పొలకల మల్లికార్జున్ వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక నగరంలో అరాచక పాలన చేస్తున్న వైసీపీని అంతం చేయాలంటే వైసీపీని ఇంటికి సాగనంపాలని జనసేన సీనియర్ నేత పొలకల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఇటీవల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేనలో చేరిన పోలకల మల్లికార్జున్ బుధవారం జన సేన నాయకులతో ఆయన అనుచరులు సుమారు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్వి ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై గాంధీ రోడ్డు వరకు సాగింది. ర్యాలీ ప్రారంభంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పొలకల మల్లికార్జున్, కిరణ్ రాయల్ రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిని, జన సైనికులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో వైసీపీ అభ్యర్థికి ఓటు వేస్తే ప్రజలకు ఉండేందుకు ఇల్లు కూడా ఉండదని ఆరోపించారు. జనసేన పార్టీనీ తిరుపతి కంచుకోటగా మరుస్తామని, పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం పార్టీని స్థాపించి అండగా నిలుస్తున్నారని కొనియాడారు.



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నేతలు



భారీ ర్యాలీగా వస్తున్న పోలకల మల్లికార్జున్, జనసేన నేతలు

రానున్న ఎన్నికల్లో జనసేన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు గెలిపించుకునేందుకు సాయశక్తుల కృషి చేస్తామని, తిరుపతిలో వైసీపీ పని అయిపోయిందని మల్లికార్జున అన్నారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరంగా ఉన్న తిరుపతి మత్తుకు అడ్డగా చేశారని, రాక్షస పాలన చేస్తున్న వైసిపిని సాగనంపాలంటే జనసేనతోని సాధ్యమని తెలిపారు. ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో భూకబ్జాలు దాడులు అధికమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధిని వక్రీకరించే బుద్ధి కూటమినేతలది

- అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టి యత్నం
- వైసిపి యువజన విభాగం నేతలు ఆగ్రహం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వలాభాపేక్ష, వెన్నుపోటు రాజకీయాలు నడుపుతూ నమ్మించి మోసం చేసే దగాకోరు కూటమి నేతలు నేడు ఎన్నికల వేళ అధికారం కోసం మరింత బరితెగింపుకు పాల్పడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే అజయ్ కుమార్, పసుపు లేటి సురేష్ ధ్వజమెత్తారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధి అంటే గిట్టని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఎక్కడ అభివృద్ధి జరిగినా వక్ర బుద్ధితో వాస్తవాలను వక్రీకరించి నిందారోపణలు చేస్తూ తద్వారా ప్రజల్ని మభ్యపెట్టేందుకు దిజగజారుడు రాజకీయాలకు దిగుతున్నారని విమర్శించారు. పోటీ చేసే వారు అ ప్రాంతంలో ప్రజల సమస్యలు, ఆ ప్రాంతం అభివృద్ధి చేసే విధానాలపై ప్రచారంలో ప్రజలకు భరోసా ఇస్తూ ముందుకు సాగడం రాజకీయ నీతి కలిగిన నాయకుల లక్షణమన్నారు. అయితే ఇందుకు భిన్నంగా అధికార దాహంతో రలిగిపోతూ తిరుపతిలో జరిగిన అభివృద్ధిపై, ప్రజా సంక్షేమానికి కృషి చేసిన టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఎనాడు తిరుపతి గురించి, తిరుపతి ప్రజల గురించి ఆలోచించి ఏ పని చేయని కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం అని, విస్తారంగా రోడ్లు వేస్తే టీడీఆర్ బాండ్లు స్కాం అని అభివృద్ధిపై



సమావేశంలో మాట్లాడుతున్న యువజన విభాగం అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్

అబాండాలు వేస్తూ తద్వారా లబ్ది పొందాలని చూడడం విడ్డూరమున్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి మంచితనం, వారు చేసిన అభివృద్ధిని కళ్లారా చూసి వారి నాయకత్వం తీరును, పని తనాన్ని కొనియాడుతున్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేయని కూటమి నేతలు చేసిన మంచిని తూలనాడుతూ నిత్యం పాడిందే పాడరా పంగనామాల దాసరి అనే చందాగా కూటమి కుట్ర నేతలు వ్యవహార తీరు సాగుతోందని, దీన్ని చూసి ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. రాజ్యాంగ వరంగా పోటీ చేయరం సహజం అయితే మీరు ప్రజలకు ఏమి చేస్తారో చెప్పి ఓట్లు అడిగితే మంచిదని కూటమి నేతలకు వారు హితవు పలికారు. అధికార పిచ్చి పరాకాష్టకు చేరినట్టు రోజు పిచ్చి ప్రలాభాలు మాట్లాడితే ప్రజలు నమ్మరనే సత్యాన్ని కూటమి నేతలు గుర్తించి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలిపారు. లేకుంటే ప్రజా చీత్కారానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేతలు కార్తీక్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

**కోట మేజర్‌న్యూస్:** మండలంలోని అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం చిట్టేడులోని సాగర్ గ్రంధి ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్పే పద్ధతులను వివరించారు. ఫైర్ కు సంబంధించిన పరికరాలను ఉపయోగించి డెమో ద్వారా అవగాహన కల్పించారు. సి ఓ టు ఫైర్ పరికరాలు బ్లాంకెట్ బకెట్ మెథడ్స్ ను ఉపయోగించి ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ



అధికారి హరీష్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.